www.suryaa.com
నేటి దినపత్రిక
సూర్య
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 06, జనవరి 2024 పేజీలు - 8

# పార్లమెంట్ ఎన్నికలకు... పార్టీల సమాయత్తం

## టిక్కెట్ల వేటలో ఆశావహులు

## ఎవరి ప్రయత్నాల్లో వారు బిజీ బిజీ





నల్లగొండ ఉమ్మడి జిల్లా బ్యూరో

పార్లమెంట్ ఎన్నికలకు రాజకీయ పార్టీలు సమాయత్తమవుతున్నాయి. కాంగ్రెస్, బిఆర్ఎస్ బిజెపీ పార్టీ అధిష్టాన నాయకులు అభ్యర్థుల ఎంపికను కొలిక్కి తేవడంతో పాటు కార్యకర్తలను, నేతలను ఎన్నికలను సిద్ధం చేసేందుకు కార్యాచరణ రూపొందించి అమలు చేసే పనిలో నిమగ్నమయ్యారు. నల్లగొండ ఉమ్మడి జిల్లాలోని నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ స్థానాలలో ప్రధాన పార్టీలు గెలుపొందేందుకు పాగా వేస్తున్నారు. ప్రజాబలం, ఆర్థిక బలం ఉన్న అభ్యర్థిని బరిలో దించేందుకు కసరత్తులు మొదలు పెట్టారు. టికెట్ల కోసం అభ్యర్థులు బిజీ బిజీ గా ఉన్నారు.నల్లగొండ పార్లమెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థులుగా సీనియర్ నేత కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డిలు పోటీ పడుతున్నారు. జానారెడ్డి తనయుడికి టికెట్ రాకపోతే జానారెడ్డి బరిలోకి దిగే అవకాశం లేకపోలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ పరిధిలోని ఆరు అసెంబ్లీ స్థానాలల్లో అత్యధికంగా కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొంది సుమారు 3 లక్షల పై చిలుకు ఓట్ల మెజార్టీ సాధించిన విషయం తెలిసందే. అదే విధంగా బిఆర్ఎస్ నుంచి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి, తెలంగాణ ఉద్యమ నేత చాడ కిషన్ రెడ్డిలు పోటీ పడుతున్నారు. పారిశ్రామిక వేత్త మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపురెడ్డి కూడా పోటీ పడుతున్నారు. ఈ ముగ్గురిలో ఎక్కువగా తేరా చిన్నపురెడ్డికే మిగతా 2లో

# ఆంధ్రప్రదేశ్ ముద్రించిన తెలంగాణ ప్రాంత చిరునామ కలిగిన ఆధార్ చూయించి ప్రయాణం చేయవచ్చు

## ఇన్చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నల్లగొండ జిల్లా బ్యూరో

మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్.టి.సి బస్సులలో బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్‌లు ఉచిత ప్రయాణం కోసం ఆంధ్ర ప్రదే శ్ రాష్ట్రం ముద్రణ చేసిన తెలంగాణ ప్రాంత చిరునామా కలిగిన ఆధార్ కార్డు కూడా చూపించి ప్రయాణం చేయవచ్చని ఇంచార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డుతో పాటు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ గుర్తింపు కార్డు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు నివాస అడ్రస్ తో జారీ చేసిన గుర్తింపు కార్డులు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ సంక్షేమ డైరెక్టరేట్ జారీ చేసిన గుర్తింపు కార్డులను చూపించి ఏదైనా ఒరిజినల్ చూపించి ఉచితంగా ప్రయాణ చేయవచ్చని, ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఆర్ఎస్ఆర్టీసీ) బస్సులలో మహా లక్ష్మి పథకం అమలులో భాగంగా తెలం గాన ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అన్ని వయసుల బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్స్ కు ఉచితంగా ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ జీ.వో. ఎంఎస్. నెంబర్ 47ను జారీ చేసిందని ఆయన తెలిపారు. అట్టి ఉత్తర్వుల మేరకు తెలం గాణ రాష్ట్రంలోని జిల్లా ఆర్డినరీ (పల్లెవె లుగు, మినీ పల్లె వెలుగు), డిస్ట్రిక్ట్ ఎక్స్ ప్రెస్ బస్సులలో తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తూ విధిగా గుర్తింపు కార్డులైన ఆధార్, ఎన్నికల సంఘం జారీ చేసిన గుర్తింపు కార్డు, డ్రైవింగ్



లైసెన్స్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్ జారీ చేసిన ఐడి కార్డు, డిజేబుల్, సీనియర్ సిటిజన్స్ డైరెక్టరేట్ జారీ చేసిన గుర్తింపు కార్డులు ఒరిజినల్ చూపించి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని పొందాలని ప్రజలకు ఆయన ఈ ప్రకటన లో విజ్ఞప్తి చేశారు.

# ధరఖాస్తులను అన్‌లైన్‌లో నమోద్ ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలి

## – కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి కలెక్టరేట్, మేజర్ న్యూస్ ః ప్రజాపాలనలో ప్రజల వద్ద నుండి స్వీకరి స్తున్న ధరఖాస్తులను ఆన్ లైన్‌లో నమోద్ ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జడగే డాటా ఎంట్రి సిబ్బం దికి సూచించారు. శుక్రవా



రం కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజాపాలన ధరఖాస్తులను ఆన్‌లైన్ నమోద్ చేసేందుకు డేటా ఎంట్రి సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్స్ ద్వార అభయ హస్తం క్రింద మహలక్ష్మి,రైతు భరోసా,గృహ జ్యోతి,చేయూత,ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై అన్‌లైన్‌లో చేసే విధానంపై రిసోర్స్ పర్సన్స్‌కి శిక్షాణ కార్యక్రమమును నిర్వహించారు. ఈ శిక్షాణ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ పాల్గోన్ని మాటలాడుతు ప్రజలు ధరఖాస్తులో పేర్కోన్న విధంగానే అన్‌లైన్‌లో నమోద్ చేయాలని,నమోద్ అనంతరం వచ్చిన నెంబర్‌ను సంబందిత మిగతా 2లో

# పి.ఆర్.టి.యు.టి.ఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన వేముల వీరేశం

చిట్యాల, మేజర్‌న్యూస్ : గురువారం నకరేకల్‌లో జరిగిన కార్యక్రమంలో పిఆర్‌టి యుటీఎస్ క్యాలెండర్‌ను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంత రము పిఆర్‌టియుటిఎస్ చిట్యాల మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించ డం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ చిట్యాల శాఖా అధ్యక్షులు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అంబటి సత్తయ్య, యానాల ప్రతాపరెడ్డి, మిద్దెల శ్రీధర్, ఏదుల్ల నాగరాజు పాల్గొన్నారు.



# అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు

## మాలాధారణ భక్తులకు అన్నదానం

## సేవలో పాల్గొన్న మడ్ల శ్రీనివాస్ రెడ్డి రజిత దంపతులు

## సన్మానించిన అయ్యప్ప గురు స్వాములు

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని చౌరస్తాలో గల శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్ప దేవాలయ సముదాయం లో అయ్యప్ప మాలధారణ భక్తులకు శుక్రవారం ఒక్కరోజు అన్నదాన కార్యక్రమాన్ని మడ్ల రజిత శ్రీనివాస్ రెడ్డి దంపతులు తమ చేతుల మీదుగా నిర్వహించారు. అయ్యప్ప దేవాలయంలో ప్రతి సంవత్సరం మండల కాల సమయంలో అన్నదాన కార్యక్రమాన్నీ నిర్వహించ బడుతుంది. ఇందులో భాగంగా ఒక్కరోజు అన్నదాన కార్యక్రమంలో మడ్ల రజిత శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని సైతం చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారణ గురు స్వాములు అన్నదానం చేసిన దంపతులను శాలువాలతో సన్మానం చేసి ప్రత్యేక ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ గురు స్వాములు చిట్టెడి ప్రభాకర్ రెడ్డి గురు స్వామి, బొడిగె సాంబశివ గౌడ్ గురుస్వామి, భూతరాజు సత్తయ్య గురుస్వామి, శంకర్ గౌడ్ స్వామి, అయ్యప్ప మాలాధారణ స్వామి భక్తులు శాలువాతో సన్మానించి ప్రత్యేక ఆశీర్వాదం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



### రెడ్‌క్రాస్ సోసైటి ఆద్వర్యంలో

# వృద్దులకు ఉచితంగా పరీక్షలు




భువనగిరి రూరల్, మేజర్‌న్యూస్ ః భువనగిరి మండల పరిదిలోని రాయగిరి సమీపంలోని సహ1దయ ఆనాధ వృద్ద ఆశ్రమములో ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటి యాదాద్రిభువనగిరి జిల్లా శాఖ ఆద్వర్యంలో వృద్దులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్బంగా మోబైల్ టెస్టింగ్ వ్యాన్ సౌకర్యంతో ఈ పరీక్షలను 60 సంవత్సరాలు దాటిన వృద్దులకు నిర్వహించడం జరుగుతుందని దిడ్డి.బాలజీ తెల్పారు. ఈ సందర్బంగా ఆశ్రమములోని పలువురు వృద్దులకు పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేసారు. ఈ కార్యక్రమములో ఒగ్గు క్రిస్టాఫర్ తదితరులు పాల్గోన్నారు.

# కొత్త బాలరాజును పరామార్శించిన కౌన్సిలర్ పంగరెక్క స్వామి



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణ సీనియర్ కాంగ్రేస్ నాయకులు కొత్త బాలరాజును భువనగిరి పట్టణంలోని 8వ వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి పరామార్శించారు. ఇటివల బాలరాజు తల్లి మరణించడంతో విషయం తెలుసుకున్న స్వామి మరియు మాజీ కౌన్సిలర్ దేవరకొండ నరసింహ స్వామి,పట్టణ ఎస్సీ సెల్ నాయకులు రాజుతో కలసి బాలరాజును పరామార్శించారు.

# రాబోయో రోజులలో హౌజింగ్‌బోర్డు కాలనీ సేఫ్ జోన్

### – ప్రమోద్ కుమార్

భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణంలోని 10,16 హౌజింగ్ బోర్డు కాలనీని పూర్తిగా సేఫ్ జోన్ కాలనీగా మార్చుతున్నామని కాంగ్రేస్ సీనియర్ నాయకులు, మున్సిపాల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్ అన్నారు. ఈ సందర్బంగా ప్రజా పాలన కార్యక్రమమును శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా డిసిపి రాజేష్ చంద్ర పాల్గోన్నారు. సిఐ సుధీర్ కుమార్ సహకారంతో 10,16 వార్డులలో 12 సిసి కెమెరాలను ఏర్పాటు చేయుటకు గుర్తించారు. జనవరి 15 సంక్రాతిలోపు పూర్తి సేఫ్ జోన్‌గా హౌజింగ్ బోర్డును ఏర్పాటు చేయడం జరుగుతుందని,అ తరువాత భువనగిరి మున్సిపాలిటిలోని అన్ని వార్డులలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెల్పారు. ఈ కార్యక్రమములో 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ, వార్డు అధ్యక్షులు అమానతుల్లా, పిన్నింటి స్టాన్లీ,బలరాం రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.



# టీఎస్‌యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక





శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః టీఎస్‌యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం సంఘ సమావేశంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మహమ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శిగా పుణ్యమూర్తి జయసాగర్, ఉపాధ్యక్షుడి ఎం దేవయాని, నల్ల చక్రపాణి, ఆర్థిక కార్యద ర్శిగా అల్లం శంకర్, ఎఫ్‌డ బ్లూఎఫ్ కన్వీనర్‌గా కడేరు రవి ఎన్నికయ్యరు. ఈ కార్యక్రమంలో రాగి రాకేష్, పుట్ట రాములు, యశోద, శ్రీనివాసులు, అంజనేయులు, శకుంతల, మానస, సృజన, రామకృష్ణ రెడ్డి, సైదులు, యాదగిరి, శ్రీహరి, శ్రీనివాస్ గౌడ్, తదిత రులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

### డీఎంహెచ్వో



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః ఉచిత మెడికల్ క్యాంపును ఆర్థిక స్తోమత లేని పేదవాళ్లు సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ జిల్లా డిఎంహెచ్వో కొండలరావు అన్నారు. శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులో పాల్గొని మాట్లాడారు. నైపుణ్యం కలిగిన వైద్య బృందం క్యాంపు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, జయలక్ష్మి ప్రసాద్, భిక్షమయ్య, జంగయ్య, చంద్రమౌళి ప్రభాకర్, శివ, హరినాయక్ పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు... పార్టీల సమాయత్తం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజా బలం ఉన్నట్లు తెలుస్తుంది. తేరా తెలుగు దేశంలో ఉన్నప్పుడు ఎంపీ గా 2014లో పోటీ చేసి రెండవ స్థానంలో నిలిచారు. బిఆర్‌ఎస్ నుంచి పోటీ చేసిన పల్లా రాజేశ్వర్ రెడ్డి మూడవ స్థానంలో నిలిచారు. ఈ సారి ఎలాగైనా నల్లగొండ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు కేసీఆర్, కేటీఆర్‌లు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు.కాంగ్రెస్ ను ఢీ కొనాలంటే పారిశ్రామిక వేత్త అయిన తేరా చిన్నపు రెడ్డికే అవకాశం కల్పించనున్నట్లు సమాచారం. నల్లగొండ పార్లమెంట్ నుండి బిజెపి అభ్యర్థులుగా మన్యం రంజిత్ యాదవ్, న్యాయవాది నూకల నర్సింహారెడ్డి, డాక్టర్ వర్షిత్ రెడ్డిలు పోటీ పడుతున్నారు. రాష్ట్ర నాయకత్వం ఎవరికి అవకాశం కల్పిస్తుందోనని బిజెపి నాయకులు ఎదురుచూస్తున్నారు. భువనగిరి పార్లమెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి తో పాటు మరో పారిశ్రామిక వేత్త సతీమణి పోటీ పడుతుందని సమాచారం. బిఆర్‌ఎస్ నుండి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డిలు పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. అదే విధంగా బిజెపి పార్టీ నుండి పి.వి. శ్యామ సుందర్ రావు, మాజీ భువనగిరి ఎంపి బూర నర్సయ్య గౌడ్ ల పేర్లు విన్పిస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికలకు రాజకీయ పార్టీలు సమాయత్తమవుతున్నాయి. కాంగ్రెస్, బిఆర్‌ఎస్, బిజెపి పార్టీల అధిష్టానం నాయకులు అభ్యర్థుల ఎంపికను కొలిక్కితేవడంతో పాటు కార్యకర్తలు, నేతలను ఎన్నికలకు సిద్ధంచేసేందుకు కార్యాచరణ రూపొందించి అమలు చేసే పనిలో నిమగ్నమయ్యారు. నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీలు పాగా వేసేందుకు ప్రజాబలం ఉన్న అభ్యర్థులను బరిలోకి దింపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. సిట్టింగ్ స్థానాలైన నల్లగొండ, భువనగిరి స్థానాలను తిరిగి దక్కించుకునేందుకు ఎఐసిసి, టిపిసిసి, ముఖ్యమంత్రి వ్యూహాత్మక రచనలు చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాల కు గాను 11 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోగా కేవలం 1 సూర్యాపేట అసెంబ్లీ స్థానానికే బిఆర్‌ఎస్ పరిమితమైంది. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే రెండు పార్లమెంట్ స్థానాలను దక్కించుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుండగా బిఆర్‌ఎస్ మాత్రం ఓడిపోయిన దగ్గరే వెతుక్కోవాలనే విధంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు రెండు స్థానాల్లో ఏ పార్టీకి పట్టం కడతారో వేచి చూడాల్సిందే...!

# ధరఖాస్తులను అన్‌లైన్‌లో నమోద్ ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

దరఖాస్తుపై లప్పనిసరిగా వ్రాయాలని సూచించారు. ఆనంతరం అట్టి ధరఖాస్తులను మీకు ఇచ్చిన సూపర్‌వైజర్లకు తిరిగి ఇవ్వాలని తెల్పారు. ఈ కార్యక్రమములో జిల్లా స్దానిక సంస్దల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కర రావు, జిల్లా పంచాయితి అధికారి సునంధ తదితరులు పాల్గోన్నారు.

# డాక్టరేట్ పట్టా అందుకున్న నాగార్జునసాగర్‌కు చెందిన శివ



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ ః నాగార్జునసాగర్‌లో చిన్ననాటి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుకున్న విద్యార్థి శివ ఈ రోజు హైదరాబాదులో డాక్టర్ పట్టా పొందారు. నాగార్జున సాగర్‌లోని పైలాన్ కాలనీకి చెందిన శివకుమార్ తండ్రి బిఈడి కళాశాలలో చిన్న స్థాయి ఉద్యోగి అటెండర్‌గా పని చేశారు. కాగా తల్లి సరోజ గృహిణి. శివ కుమార్ చిన్ననాటి నుండి విద్యాభ్యాసమంతా నాగార్జునసాగర్‌లోనే జరిగింది. 1997 లో పదోతరగతి ప్రభుత్వ మోడల్ హై స్కూల్ పైలాన్ కాలనీలో చదువుకొని, ఇంటర్మీడియట్ హిల్ కాలనీ వాసవి కాలేజీలో చదువు కున్నారు. హైదరాబాద్ జేఎన్టీయూలో ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసి ఇదే కళాశాలలో ఎంటెక్, పిహెచ్‌డి కూడా పూర్తి చేశారు. పాలిమర్ కాంపోజిట్ మెటీరియల్ పై పరిశోధన, ప్రచురణలకు గాను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. దాదాపు 95 దేశాలలో జరిగిన పరిశోధనన కంటే శివకుమార్ చేసిన పరిశోధన ప్రచురణలు ఉత్తమమైనవిగా గుర్తింపు పొందాయి. జేఎన్టీయూ ఉన్నతాధికారులు ఈ సందర్భంగా పీహెచ్డీ డాక్టరేట్ ప్రధానం చేశారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ కు చెందిన శివకుమార్ ప్రస్తుతం జేఎన్టీయూ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్నారు. సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం చెన్నకేశవ రెడ్డి పర్యవేక్షణలో శివకుమార్ పరిశోధనలు పూర్తి చేశారు.

# అకడమిక్ బబూల్ మంత్ జనవరి 11 వరకు నిర్వహించాలి

### టెక్స్ట బుక్స్, వర్క్ బుక్స్ అలైన్‌మెంట్ పాటించాలి

### ఎంఈఓ సలీం షరీఫ్

నడిగూడేం, మేజర్‌న్యూస్ : అకడమిక్ బబూల్ మంత్ జనవరి 11 వరకు నిర్వహించాలని ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. శుక్రవారం నడిగూడేం మండలం తెల్లబల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జయరామారావు అధ్యక్షతన నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల ప్రగతిని తెలంగాణ ఎడ్యుకేషన్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. పిల్లలతో గ్రంధాలయ పుస్తకాలు చవింవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సిహెచ్ బిక్షం, సిఆర్‌పీ నందిగామ రామారావు, ఆర్‌పీలు జి.సైదులు, రంగయ్య, ఓంకారయ్య, ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, సుజాత, పద్మ, ఉపేందర్, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు నెలల్లో దేవాలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్





నడిగూడేం, మేజర్‌న్యూస్ : నాలుగు నెలల్లో దేవాలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అధికారులను ఆదేశించారు. శుక్ర వారం మండలం లోని శ్రీరంగనాయక స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులకు ఆమే శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఆలయ నిర్మాణ పనుల్లో అలసత్వం వద్దన్నారు. అనంతరం శంకుస్థాపన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్బంగా సర్పంచ్ మొక్కలక్ష్మి వీణ బిక్షపతి, ఎంపిటీసీ శెట్టి జ్యోతి సతీష్‌లు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. దాతలను ఎమ్మెల్యే సత్కరించారు. ఈకార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు వేనేపల్లి చందర్ రావు, పిసిసీ డెలిగేట్ సభ్యులు సిహెచ్ లక్ష్మీ నారాయణ రెడ్డి, తాసిల్దార్ హేమా మాలిని, ఎంపిడిఓ ఎస్.డి ఇమాం,ఎంపిఓ లింగా రెడ్డి, ఎండో మెంట్ అధికారులు రమేష్, రాజయ్య, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిరిపురంలో దరఖాస్తులు పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగ కుండా ఏర్పాట్లు చేయాలన్నారు.

# కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేసిన విప్ బీర్ల ఐలయ్య

గుండాల, మేజర్‌న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని వాసవి గార్డెన్స్‌లో కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్మే శ్రీ బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య 38 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. గత ప్రభుత్వం పెట్టిన పథకాలతో పాటు ప్రస్తుత ప్రభుత్వం పెట్టిన పథకాలను కూడా పార్టీలకు అతీతంగా లబ్దిదారులకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాంద్ర అమరావతి, పలు గ్రామాల సర్పంచులు చిందం వరలక్ష్మి, మలిపెద్ది మాధవి, జడ్పీకోఆప్షన్ ఖలీల్, పలు గ్రామాల ఎంపిటిసిలు కుంచాల సుశీల, అనిత రవికుమార్,పీ ఎస్ సీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, మండల కోఆప్షన్ షాబుద్దీన్, జడ్పీసీఈఓ కృష్ణా రెడ్డి, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, తహసిల్దార్ జలజ కుమారి, ఎంపీడీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# మతసామరస్యాన్ని చాటిన కోదాడ వాసులు

## కలిసి భోజనాలు చేసిన హిందువులు, ఇస్లాం మతస్తులు

## అయ్యప్ప సన్నిధానంలో సంఘటన





కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ ప్రజలు మత సామరస్యాన్ని చాటుకున్నారు. హుజూ ర్‌నగర్ రోడ్డులో గాలి రమేష్ నాయుడు బ్రదర్స్‌కు చెందిన స్థలంలోని అయ్యప్ప సన్నిధానంలో హిందువులు, ఇస్లాం మతస్తులు కలిసి భోజనాలు చేశారు. బాజాన్ ఇమామ్ రఫీ అలీ మహమ్మద్‌లు అన్నదానం చేశారు. అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములతో కలిసి ఇస్లాం మతస్తులు భోజనాలు చేయడంతో మత సామరస్యం వెల్లివిరిసింది. గాలి శ్రీనివాస్ నాయుడు, 17వ వార్డు కాంగ్రెస్ ఇన్‌చార్జి దాదావలి, బాజాన్, అలీ, జహీర్, రఫీ, ఇమ్రాన్, ముస్తఫా, ఖాసీం, సీతారాం సింగ్ పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలు, సంక్రాంతి సంబరాల పోస్టర్ ఆవిష్కరణ



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువ జన దినోత్సవ ఉత్సవాలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా యువజన సంఘాలు, తెలంగాణ ఉద్యమ నాయకులు జిట్టా బాలకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో జిట్టా రాధమ్మ ఫౌండేషన్ సహకారంతో ఈనెల 12,13,14న భువనగిరిలోని సిఎస్ ఎన్‌ఆర్ జూనియర్ కాలేజి గ్రౌండ్స్ లో నిర్వహించే యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి "గ్రామీణ క్రీడలు" సంక్రాంతి సంబరాలు పోస్టర్‌ను శుక్రవారం పోచంపల్లి పురపాలక కేంద్రంలోని టూరిజం పార్కులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు ముద్దం సత్యం యాదవ్, మైసగొని వెంకటేశం గౌడ్, వంగూరి స్వామి, యువ నాయకులు రామకృష్ణ, చేరాల నిఖిల్, వడ్లకొండ మల్లేష్, చుక్క పవన్, దాసరి పవన్, చెక్క దేవి ప్రసాద్,రేగొండ వరుణ్ పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సర్పంచ్

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామంలో వెల్లంకి ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, ఎస్ఐ ఎం లక్ష్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దారుఢ్యాన్ని కలగ చేస్తాయని,



గ్రామంలోని యువకులంతా ఉత్సాహంగా పాల్గొని ఈ యొక్క క్రీడోత్సవాన్ని విజయవంతం చేయాలని, గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆవనగంటి నాగేష్, ఎడ్ల నరేందర్ రెడ్డి, ఆయిటి పాముల పెద్దులు, కనతాల శశిధర్ రెడ్డి, ఎర్రోళ్ల నరసింహ, తాటిపాముల కిరణ్, గంజి భాస్కర్, ఆవనగంటి ప్రవీణ్, మధు,క్రీడాకారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మునుగోడు నడిబొడ్డున ఉన్న వైన్‌షాపులను ఊరి చివరికి తరలించాలి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నడి బొడ్డున ఉన్న వైన్ షాపులను ఊరి చివరికి తరలించాలి అని తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా నాయకులు పందుల సురేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మునుగోడు కేంద్రం నడి బొడ్డున, ఇండ్ల మధ్యల వైన్ షాప్‌లు ఉండటం వలన ఆకతాయిలు తాగి మద్యం మత్తులో ఊగీ పోతు ఇబ్బంది కరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి అన్నారు. నడి సెంటర్‌లో వైన్ షాప్‌లు ఉండడం వలన ప్రజలు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు అవేదన వ్యక్తం చేశారు. నడి సెంటర్‌లో వైన్ షాప్‌లు ఉండటం వలన వైన్ షాపులకు సరుకు వచ్చినప్పుడు రోడ్డుకు అడ్డంగా వాహానాలను పెట్టడం వల్ల వాహనదారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి వైన్ షాప్‌లను ఊరీ చివరికి మార్చాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి విజ్ఞప్తి చేశాము అని గుర్తుకు చేశారు. గ్రామాలలో బెల్ట్ షాపుల బెండు తీసిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెంటనే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రభుత్వం చోరవ తీసుకొని పరిష్కారం చూపాలని కోరారు.

# మండల కేంద్రానికి విచ్చేసిన శ్రీ అయోధ్య రాముడి అక్షింతలు

## ఘనంగా శోభయాత్ర నిర్వహించిన నాయకులు

## ఇంటింటికి రాముడి అక్షింతల వితరణ



నూతనకల్, మేజర్‌న్యూస్ : శ్రీరామ జన్మభూమి అయోధ్యలో పూజలు నిర్వహించిన అక్షింతలు శుక్రవారం మండల కేంద్రానికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా సర్పంచి తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాప రవికుమార్,స్థానిక ఎంపీటీసీ 2 పన్నాల రమా మల్లారెడ్డిల ఆధ్వర్యంలో అక్షింతలకు ఘన స్వాగతం పలికి ఘనంగా శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షింతలను భక్తుల కోలాటాల, భజనలు, నృత్య గీతాల నడుమ శ్రీరామ జయ జయ రామ నినాదాలతో ఊరేగింపు నిర్వహించగా గ్రామంలో భక్త వాతావరణం నెలకొని శ్రీరామ నామ జపంతో మారుమ్రోగింది. అనంతరం అక్షింతలను గ్రామంలోని ఇంటింటికి వితరణ చేయడం జరిగిందని వారు తెలిపారు. అక్షింతలు అందని భక్తుల కొరకై శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో ఉంచడం జరిగిందని భక్తులు వెళ్లి తీసుకోవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంభు లింగేశ్వర స్వామి ఆలయ ముఖద్వారానికి తలుపులు బహుకరణ చేసిన దాతలు ఉప్పుల రాజలింగం భాగ్యలక్ష్మి దంపతులు, చురకంటి చంద్రారెడ్డి, బద్దం వెంకట్రెడ్డి, దేవిరెడ్డి నర్సిరెడ్డి, కళ్లెం మధు, గునిగంటి మల్లయ్య గౌడ్, ఇందిరమ్మ, శ్వేత, వరలక్ష్మి, భాగ్యలక్ష్మి, గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే

# డా॥ఎస్.ఎ. సంపత్ కుమార్‌కు వినతి



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతు ఎఐసిసి కార్యదర్శి మరియు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌కు భువనగిరి పట్టణ ఐన్‌టియూసీ పట్టణ అధ్యక్షులు మరియు సంపతన్న యువసేన రాష్ట్ర అధ్యక్షులు దండు నరేష్ ఆధ్వర్యంలో వినతి పత్రంను అందించారు. ఈ సందర్భంగా దండు నరేష్ మాటలాడుతు తెలంగాణ వస్తే మాలాంటి నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తెలంగాణ పోరాటంలో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత 10 సంవత్సరాలుగా ఏలాంటి ఉద్యోగాలు రాలేదని, తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకోవడం కోసం దొరల పాలన నుండి తెలంగాణను రక్షించుకోవడం కోసం అందరం కలసి కేసిఆర్ ప్రభుత్వంను దించి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంను తీసుకు వచ్చి తల్లి సోనియమ్మ రుణం తీర్చుకున్నామని తెల్పారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని రోడ్డు రవాణా సంస్థ కార్పోరేషన్‌లో శ్రామిక్ మెకానిక్ పోస్టులు అన్ని డిపోలలో ఖాలిగా ఉన్నాయని, వాటిని వెంటనే బర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో శివ, శ్రీకాంత్, నరేష్, శేఖర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# హాలియా ఎస్సీ కాలనీ వాసికి ఓయూ డాక్టరేట్



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీలో, ఎస్సీ కాలనీకి చెందిన బద్దెపాక ప్రసాద్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొ.ఎస్.రామచంద్రం పూర్వ ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పర్యవేక్షణలో నెట్-జెర్ ఫ్లో "ప్రైవసీ ప్రెసెర్వింగ్ అండ్ హ్యాండ్లింగ్ వుల్నేరబిలిటీస్ అఫ్ స్మార్ట్ కాంట్రాక్ట్స్ ఓవర్ బ్లాక్చైన్" అనే అంశం మీద పరిశోధన గ్రంథాన్ని సమర్పించగా తనకు డాక్టరేట్ వచ్చిందని డాక్టర్ బద్దెపాక ప్రసాద్ తెలిపారు. ప్రసాద్ వివిధ జాతీయ, అంతర్ జాతీయ స్థాయిలో జర్నల్స్ రాసారు. ఈ సందర్భంగా తనను చిన్నప్పటినుండి ఎంతగానో ప్రోత్సహించిన తన గురువులకులినా మంచిని కోరుకున్న నా మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేసారు. డా. బి ర్ అంబెద్కర్ మార్గం లో సమాజ వృద్ధికి తనవంతు కృషి చేస్తానని డాక్టర్ బద్దెపాక ప్రసాద్ తెలియజేసారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## ఎంపీటీసీ భీమనపల్లి సైదులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీ భీమనపల్లి సైదులు అన్నారు. శుక్రవారం మండలంలోని ఇప్పర్తి గ్రామంలో అభయ హస్తం ఆరు గ్యారంటీల పథకం ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆరు గ్యారంటీల పథకానికి దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ప్రతి దరఖాస్తుదారుడు దరఖాస్తు ఇచ్చిన వెంటనే రసీదు తీసుకోవాలన్నారు. దరఖాస్తు విషయంలో ప్రజలు జాగ్రత్తగా దరఖాస్తు ఫారాన్ని నింపాలన్నారు. ఈ కార్యక్రమంలోతహసీల్దార్ ఎం.నరేందర్, ఇప్పర్తి గ్రామ సర్పంచ్ బొజ్జ సుజాత శ్రీను, ఉప సర్పంచ్ అదేపు సైదులు, మాజీ ఉప సర్పంచ్ పుల్కరం సైదులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.లింగస్వామి, వివిధ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.




# అయోధ్య శ్రీరాముని అక్షంతలు శోభాయాత్ర



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కిస్టాపురం గ్రామంలో అయోధ్య శ్రీరాములవారి అక్షంతలు శోభాయాత్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, మహిళలు, స్వాములు అయోధ్య రామని అక్షింతల శోభాయాత్రను ఘనంగా స్వాగతించారు. అనంతరం గ్రామ పంచాయతీ కూడలి వద్ద గ్రామ పెద్దలు నాయకులు పాల్గొని ప్రతి ఇంటికి అయోధ్య రాముని అక్షింతలు తీసుకొని వెళ్లారు. అయోధ్య శ్రీరాముని ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కిస్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, కిస్టాపురం గ్రామ సర్పంచ్ నందిపాటి రాధా రమేష్, కిస్టాపురం, ఉప సర్పంచ్ ఆకుల అనిల్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాజుల అంజయ్య గౌడ్, బిజెపి జిల్లా కార్యదర్శి వేదాంతం గోపీనాథ్, బిజెపి మండల నాయకులు సురిగి నరసింహ గౌడ్, దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పోగుల సుధాకర్ రెడ్డి, చినగోని కాటంరాజు, కిస్టాపురం అయ్యప్ప గురు స్వాములు యాదగిరి రెడ్డి, మునం వెంకటేష్, అయ్యప్పల బృందం బిఆర్ఎస్ పార్టీ నాయకులు నందిపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం

## ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్, మేజర్ న్యూస్ : ప్రజా ప్రతినిధు లు అధికారుల సమన్వ యంతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్య మని తుంగతుర్తి శాసన సభ సభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేం ద్రంలోని మండల పరిష త్ కార్యాలయంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమా వేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేసి వారి అభివృద్ధి సంక్షేమానికి కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోలో భాగంగా అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు పథకాలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమ పాలన నిర్వహిస్తుందని ఇక రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కొనసాగుతుందని అన్నారు. లబ్దిదారులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదని అన్నారు. ప్రజల వద్దకు సంబంధిత అధికారులు వెళ్లి ఎంపిక చేసి వారి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అనంతరం అధికారులు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. తదుపరి వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతి నిధులకు నివేదికను ప్రజా ప్రతినిధులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, ఎంపీడీవో ఇందిర,తహసిల్దార్ శ్రీనివాసరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# ఎమ్మెల్యే మందుల సామేల్‌కు మంత్రి పదవి ఇవ్వాలి



నూతనకల్, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి నియోజకవర్గము నుండి ఎమ్మెల్యేగా గెలిచి నటువంటి మందుల సామేల్‌కు మంత్రి పదవి ఇవ్వాలని మండల ఎంఆర్పిఎస్ నాయకులు కందుకూరి శ్రీకాంత్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు, దళితుల సామాజిక వర్గం నుంచి వచ్చినటువంటి అన్న సామేల్‌కు అన్ని వర్గాల ప్రజల మద్దతు ఉంటుందని, ఆయనకు మంత్రివర్గంలో చోటు కల్పించాల్సిందిగా బడుగు బలహీన వర్గాలు సంపన్న వర్గాలు తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు కార్యకర్తలు ఉద్యమ నాయకులు అందరు కూడా తుంగతుర్తి నుంచి గెలిచినటువంటి ఎమ్మెల్యేను మంత్రిగా చూడాలని కోరుకుంటున్నారన్నారు. దానికి కారణం తుంగతుర్తి గడ్డ కాంగ్రెస్‌కి అడ్డ కాబట్టి రానున్న రోజుల్లో తుంగతుర్తిని బలమైన కాంగ్రెస్ పార్టీ గడ్డగా మార్చడంలో ఎమ్మెల్యే ఎంతో చొరవ తీసుకొని అభివృద్ధి చేసి చూపిస్తాడని కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటాడని, కార్యకర్తలు అందరికీ వారి పైన ఎంతో నమ్మకంతో ఉన్నారని అందుకని వారికి మంత్రి పదవికి అవకాశం కల్పిస్తే తుంగతుర్తి అభివృద్ధి పదంలో ముందుకెళ్తుందని తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు, ఆశావాహులు అందరూ కోరుకుంటున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అక్రమంగా నిర్మిస్తున్న చర్చి భవనాలను తొలగించాలి

## అధికారులకు ఫిర్యాదు చేసిన బిజెపి పార్టీ నాయకులు





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల పరిధిలో కొందరు క్రిస్టియన్ మతస్తులు అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా చర్చి భవనాలను నిర్మిస్తున్నారని వాటిని తొలగించాలని శుక్రవారం కొల్ముంతలపాడ్ గ్రామ సెక్రెటరీకి ఫిర్యాదు చేయడంతో పాటు, మండల ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లో అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినట్లు బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొడిగె సాంబశివ గౌడ్, కొండమల్లేపల్లి ఎంపీటీసీ చెన్నగోని శివ గౌడ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుంభం యాదగిరి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు జితేందర్, భరత్, పగిళ్ల సాగర్, బోద అంజి నెల్లికంటి గోపి, ఆకాష్, కొత్త అఖిల్, గోపి, జహీర్. రమేష్ నాయక్, అంజి నాయక్ పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమము




భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని 19వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమము వార్డు కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మీ కృష్ణ యాదవ్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా ఈ కార్యక్రమములో ముఖ్య అతిధులుగా మున్సిపాల్ కమీషనర్ నాగిరెడ్డి, చైర్మన్ అంజనేయులు పాల్గోన్నారు. ఈ సందర్బంగా వార్డు కౌన్సిలర్ మాటలాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వచ్చిన తరువాత గత 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలు తీవ్ర ఇబ్బందులు పడినారని,కాని నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అర్హులైన అందరికి అన్ని రకాల పధకాలను అమలు చేస్తుందని తెల్పారు. వీటిని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**చివ్వెంల :** ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే హామీ ఇచ్చిన విధంగా సంక్షేమ





పథకాలైన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం ప్రారంభించామని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్యానాయక్ తండ గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ఆశ్వీరదించి ఏర్పాటు చేసిన ఇందిరమ్మ రాజ్యం ద్వారా ప్రజల గుమ్మాల వద్దకు ప్రభుత్వ అధికారులు వచ్చి ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఆరు గ్యారెంటీల పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలను అందిస్తామన్నారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణను మాజీ ముఖ్యమంత్రి అప్పుల పాలు చేశారని ఆరోపించారు. ప్రజల సొమ్ముతో కట్టిన కాళేశ్వరం బ్యారేజ్ ని చూస్తే కడుపు తరుక్కుపోతుందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మాణాల పేరుతో అప్పులు చేసిన ధనం అవినీతి పాలైందని విమర్శించారు. హామీలను నెరవేర్చేందుకు ఎంత దూరమైనా వెళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధరవత్ వీరన్ననాయక్, సర్పంచ్ ధరవత్ బికారి, ఎంపీటీసీ సుశీల, సాగర్, మాజీ జడ్పీటీసీ చింతమల్ల రమేష్, మాజీ ఎంపీటీసీ నాగు నాయక్, మాజీ సర్పంచ్ రాములు నాయక్, రవి, వార్డు మెంబర్ నిలాభాయ్, అంబి, రాజు వీరు నాయక్, కోటి తదితరులు పాల్గొన్నారు.

**తుర్కపల్లి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారెంటీలను ప్రతి గడపకు చేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ఈ ప్రజాపాలన గ్రామ సభ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం నాడు తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. ముందుగా అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ప్రజల వద్ద నుండి దరఖాస్తులను సేకరించిన






సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు రెండు పథకాలను ప్రమాణ స్వీకారం చేసిన రోజే ప్రకటించడం జరిగిందని మిగతా పథకాలను కూడా వంద రోజుల్లో అమలు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశ్యా నాయక్, స్థానిక ఎంపిటిసి సభ్యులు గిద్దె కరుణాకర్, ఉప సర్పంచ్ గొప్ప సిద్ధారెడ్డి, పంచాయితీ సెక్రటరీ నర్సింటు, కారోబార్ ఎరుకల స్వామి గౌడ్, వార్డు సభ్యులు జెరిపోతుల చంద్రయ్య, కో ఆప్షన్ మెంబర్ వేవరుప్పల బాలయ్య, నాయకులు బీరకాయల అనీల్ కుమార్, గొప్ప లింగారెడ్డి, దానబోయిన మల్లేశం పాల్గొన్నారు.

**చివ్వెంల :** ప్రజాపాలనో అభయహస్తం గ్యారెంటీ పథకాల కోసం అర్హులైన ప్రతి



ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని జడ్పీసీఈఓ అన్నారు. శుక్రవారం చివ్వెంల మండల కేంద్రంతో పాటు లక్ష్మీనాయక్ తండ, పులి తండ, మూన్య నాయక్ తండ, గ్రామాలలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని జెడ్పీసీఈఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులతో మాట్లాడారు. దరఖాస్తు పత్రంతో పాటు ఆధార్‌కార్డు జీరాక్స్ విధిగా జత చేయాలని తెలిపారు. దరఖాస్తుదారుల సందేహాలను అధికారుల నివృత్తి చేస్తూ దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు డిఎండబ్ల్యూఓ జగదీశ్వర్ రెడ్డి, ఇరిగేషన్ డిపార్మెంట్ శ్రీనివాసరావు, తహసిల్దార్ రంగారావు, ఎంపీడీఓ లక్ష్మి, ఎంపీఓ టి. గోపి, డిప్యూటీ తహసిల్దార్‌ర్షూన్సీ, మండల వ్యవసాయ అధికారి ఆశకుమారి, వెటర్నరీ డాక్టర్ సంతోష్ కుమార్, కరెంటు ఏఈ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరిటౌన్ :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభయ




హస్తం పథకంను అందరు వినియోగించుకోవాలని భువనగిరి మున్సిపాలిటి పరిది లోని 8వ వార్డు ప్రజలకు వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి తెల్పారు. ఈ సందర్బంగా శనివారంతో గడువు ముగియడంతో వార్డులోని అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకంను సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమములో కో-అప్షన్ సభ్యులు ఇట్టబోయిన సబిత గోపాల్, సఫీయొద్దీన్, లక్ష్మి, ధనలక్ష్మి వార్డు ప్రజలు పాల్గోన్నారు.

**కోదాడ రూరల్ :** 34వ వార్డులో ప్రజాపాలన కొనసాగుతోంది. కౌన్సిలర్ గంధం






యాదగిరి పాల్గొని మాట్లాడారు. వార్డు పరిధిలోని అర్హులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, మేనేజర్ రమేష్, అధికారులు, వార్డు ప్రజలు గుండెపంగు రమేష్, రాంబాబు, బాబురావు, పుల్లయ్య, సతీష్, పాల్గొన్నారు.

**దేవరకొండ :** శుక్రవారం ప్రజాపాలన ఐదవ రోజు సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ చందంపేట మండలం చిత్రియాల గ్రామపంచాయితీ ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించిన జాల నర్సింహారెడ్డి మాట్లాడుతూ పేదల ప్రభుత్వం మనది



ఎవరికి కూడా ఇబ్బందులు కలగకుండా అధికారలు సమన్వయం పాటిస్తూ దరఖాస్తులను స్వీకరించాలన్నారు. 6వ తారీఖు వరకు ప్రజలందరూ కూడా దరఖాస్తులను అధికారులకు సమర్పించు కోవాలన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది అన్నారు. అదే విధంగా తెలంగాన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ప్రజల వద్దకు పాలన అనే నినాదంతో ప్రతి మున్సిపాలిటీలలో పట్టణాల లో గ్రామ పంచాయితీలో ప్రజా ప్రతినిధులు అధికారులచే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టింది. ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను అభయహస్తం గ్యారెంటీ పథకాలను మహాలక్ష్మి పథకం కింద 2500, వంటగ్యాస్ సిలిండర్ 500, ఇందిరమ్మ ఇండ్ల పథకం ఐదు లక్షలు, రైతు భరోసా పథకం కింద ఏడాదికి 15000 గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, చేయూత పథకం ద్వారా వృద్ధాప్య పింఛన్లు 4000, వికలాంగులకు 6000 రూపాయలు అర్హులందరికి అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమం సర్పంచ్ కాకునూరి రంగయ్య, ఉప సర్పంచ్ యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బందెల వెంకటయ్య, అంకుల్ రాములు, బద్దెల తిరుపతయ్య, ఆంజనేయులు, అధికారులు పాల్గొన్నారు.

**తిరుమలగిరి(సాగర్) :** ప్రజాపాలనలో భాగంగా తిరుమలగిరి మండలం గరికే నట్టు



తండాకి విచ్చేసి, కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి, జిలా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం సాగర్ రెడ్డి, యడవెల్లి వల్లభ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు క్రిష్ణ నాయక్, తండా పెద్దలు, యువకులు, మండల అధికారులు పాల్గొన్నారు.



**భూదాన్‌పోచంపల్లి :** అర్హులందరికీ ఆరు గ్యారెంటీ స్కీంలను అందజేస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని 11వ వార్డులో మరియు మండల పరిధిలోని దంతూరు, వంకమామిడి, ధర్మారెడ్డి పల్లి గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన సభల్లో ఆయన పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ 6 గ్యారంటీ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రత్యేకంగా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన పేద వాళ్ళందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి ,జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్,వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, స్పెషల్ ఆఫీసర్లు నాగిరెడ్డి, దేవ్ సింగ్, విద్యాసాగర్, ఎంపీడీవో బాలశంకర్, తహసిల్దార్ మీరాబాయి, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి ,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, కౌన్సిలర్లు కుడికాల అఖిల బలరాం ,భోగ భానుమతి విష్ణు, డిసిసి వైస్ చైర్మన్ సామ మధుసూదన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ ,పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్ ,సింగిల్ విండో వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి, సర్పంచులు దోటి కుమార్ యాదవ్ ,బొడిగె శంకరయ్య ,నాయకులు మన్నె వెంకట్ రెడ్డి, గునిగంటి రమేష్ గౌడ్, బండారు ప్రకాష్ రెడ్డి ,కాసుల అంజయ్య ,ఫకీరు మల్లారెడ్డి, కర్నాటి బాలరాజు, సూరపల్లి రమేష్,బుడ్డ యాదగిరి, నాయకులు ప్రజాప్రతి నిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గంజి శ్రీను మృతి బాధాకరం

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లెపల్లి పట్టణానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమ కాలంలో సేవలు అందించిన సేవకుడు గంజి శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతోబాధాకరమని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం కొండమల్లెపల్లి పట్టణంలో అతని నివాసంలో గంజి శ్రీను చిత్ర పటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, స్థానిక సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్,మాజా ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మారం రవీందర్ రెడ్డి, జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దస్రు నాయక్, పట్టణ అధ్యక్షుడు ఎలిమినేటి సాయి, రమావత్ తులిసిరామ్, వాస్కుల కాశయ్య, కృష్ణ, దుర్గయ్య ఉన్నారు.

# ఖాతాదారులకు సంతృప్తికరమైన సేవలందించాలి

## ఎమ్మెల్యే పద్మావతి

## భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రారంభం







కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : ఖాతాదారులు సంతృప్తి చెందే విధంగా సేవలందిం చాలని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. అనంతగిరి రోడ్డులో భద్రాద్రి కో ఆపరేటివ్ అర్భన్ బ్యాంక్ బ్రాంచ్‌ను ప్రారంభించి మాట్లాడారు. బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి మాట్లాడుతూ ఖాతాదారుల విశ్వాసంతో తమ బ్యాంక్ ముందుకు సాగుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే చందర్ రావు, కౌన్సిలర్ రమాదేవి నిరంజన్ రెడ్డి, శ్రీధర్, కాశినీడి జయప్రకాష్, పార సీతయ్య, గాదంశెట్టి శ్రీనివాసరావు, సన్నే ఉదయ్, ప్రతాప్, దాసరి వేణు గోపాల్ వీరపల్లి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు

# విప్ జారీ చేసిన నల్గొండ నియోజకవర్గ ఇంఛార్జి కంచర్ల

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ మున్సిపల్ ఛైర్మన్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన నేపథ్యంలో తెలంగాణ మున్సిపాలిటీల చట్టం-2019 ప్రొవిజన్స్ ద్వారా రూల్ 8 ప్రకారం బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిల్ సభులందరికీ విప్ జారీ చేశామని నల్గొండ ఇంఛార్జి కంచర్ల భూపాల్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ విప్ నోటీసులను రాతపూర్వకంగా సభ్యులకు ప్రత్యక్షంగా గాని, కుటుంబ సభ్యులకు గానీ, అందుబాటులో లేనట్లయితే ఇంటికి గాని ప్రదర్శిస్తూ అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. చట్టసభలలో మూడింట రెండు వంతుల మంది సభ్యులు పార్టీ మారినట్లయితే విప్పు వర్తించదేమో కానీ స్థానిక సంస్థల సభ్యులకు ఇటువంటి నియమ నిబంధనలేమీ లేవని మొత్తానికి మొత్తంగా పార్టీ మారినప్పటికిని పార్టీ విప్ అందరికీ వర్తిస్తుందని ఆయన గుర్తు చేశారు. విప్‌కు వ్యతిరేకంగా పని చేసినట్లయితే వారంలోపే జిల్లా ఎన్నికల అధికారి యైనా కలెక్టర్ వారి సభ్యత్వంపై వేటు వేస్తారనీ, దీంతో ఆ సభ్యులు వారి పదవులను కోల్పోవాల్సి వస్తుందని, మున్సిపల్ చట్టం-2019, న్యాయస్థానం కూడా ఇదే అంశాన్ని పేర్కొందని కంచర్ల భూపాల్ రెడ్డి హెచ్చరించారు. కావున సభ్యులందరూ విప్‌కు అనుగుణంగా ఓటు వేయాలని ఆయన కోరారు.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ : ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృాఎషి మొత్తం ప్రకృాఎతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృాఎప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

దిక్కుతోచక రైతులు పంటలను తగుల బెట్టుకోవడం, మార్కెట్ యార్డుల వద్ద ధర్నాలు చేయడం మాత్రమే చూసిన దేశానికి తొలిసారిగా 'సమ్మె' సెగను చూపించారు మహారాష్ట్ర రైతులు. లక్షలాది లీటర్ల పాలను బజారులో పారించి, టన్నుల కొద్ది కూరగాయలను వీధుల్లో కుమ్మరించి, వేలాది గేదెలతో రహదారులను దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేశారు మధ్యప్రదేశ్ రైతులు. వీళ్లేం చేస్తారులే అన్న అధికారుల అలసత్వానికి, ప్రభుత్వ అహంకారానికి తిరుగుబాటు రుచి చూపించారు తెలంగాణ రైతులు. వీరందరికంటే ముందు మోడీ స్వరాష్ట్రంలోనే ఈ పోరాటాలకు శ్రీకారం చుట్టారు గుజరాత్ రైతులు. దేశం నడిబొడ్డున మన ప్రభుత్వాల చేతకాని తనాన్ని ఎలుగెత్తి చాటారు తమిళ రైతులు. కానీ మన ప్రభుత్వాలేం చేస్తున్నాయి. ఆవేదన ఆపుకోలేక సమ్మెకు దిగిన రైతును నిర్ధాక్షిణ్యంగా నిర్బంధించింది మహారాష్ట్ర ప్రభుత్వం. గుండె మంటను తట్టుకోలేక రోడ్డెక్కిన రైతుకు "తూపాకీ గుండ్ల"తో సమాధానం చెప్పింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. కడుపు మండి కండ్లు తెరిపించే ప్రయత్నం చేసిన రైతుకు సంకెళ్ళు వేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇంతకీ వీరు చేసిన నేరమేమిటి..? ప్రభుత్వాలే ప్రకటించిన ఉచిత విద్యుత్, సాగునీరు కావాలన్నారు. రుణమాఫీని గుర్తుచేసారు. పాల ధరను పెంచమన్నారు. చేసిన కష్టానికి, పెట్టిన పెట్టుబడికి తగిన ధర అడిగారు. ప్రజాస్వామ్యంలో వారికి ఆ మాత్రం హక్కులేదా..? కాళ్ళకింద నేల కరిగిపోతుంటే, రెక్కల కష్టం నక్కల పాలవుతుంటే రైతులేం చేయాలి పోరాడటం తప్ప...!

నేటికీ మనది వ్యవసాయ దేశం. 70శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఆ ప్రజలనే పట్టించుకోని ఈ ప్రభుత్వాలనేమనాలి. గతంలో రైతులకు చేతల్లో ఏమీ చేయకపోయినా కనీసం మాటల్లోనైనా రైతే దేశానికి వెన్నెముక అనీ, జై జవాన్.. జైకిసాన్.. అని నినదించేవారు ఏలికలు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వంలో ఆ మాత్రం ప్రస్తావన కూడా కనిపించకపోవడం ఈ ప్రభుత్వ వైఖరిని చెప్పకనే చెవుతోంది. అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోల్లో తప్ప అధికారంలోకొచ్చాక రైతుల ఊసే మరిచిపోయారు. రైతులకు రుణమాఫీ అన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ అప్పునపడ్డ రైతులెందరూ, రుణ విముక్తి కలిగించింది ఎందరికీ..? ప్రపంచంలోనే అత్యధిక ఉత్పత్తి చేసే మన మిర్చి రైతుల హాహాకారాలను ఎవరు పట్టించుకున్నారు...? వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న కార్పొరేట్ కంపెనీలకు, భూస్వాములకు, వాణిజ్య బ్యాంకుల ద్వారా వేల కోట్ల పంట రుణాలనిచ్చిన ఈ ప్రభుత్వాలు పేద రైతులను మాత్రం ప్రయివేటు రుణాల బారిన పడేసి ఆత్మహత్యల పాలు చేశాయి. దేశంలో 70శాతం ప్రజల జీవన్మరణ సమస్యను దాచిపెట్టి అభివృాఎద్ధి గురించి మాట్లాడటం కాన్సర్ పుండుకు ప్లాస్టర్ వేయడమే.... అది గాయాన్ని కనిపించనీయదు కానీ మాన్పించలేదు కదా..!

అది తెలంగాణ కావొచ్చు, ఆంధ్రా కావొచ్చు, కేంద్రం కావొచ్చు... ఇలాంటి ప్రభుత్వాలన్నీ రైతును ఆత్మహత్య తప్ప గత్యంతరం లేని స్థితికి నెట్టి, వ్యవసాయాన్ని నిరుత్సాహపరచి భూమికి దూరం చేయడమే లక్ష్యంగా సాగుతున్నాయి. వివిధ శక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం రకరకాల పద్ధతుల్లో భూఆక్రమణే ఏకైక అజెండాగా కదులుతున్నాయి. ఈ తెర వెనుక కుట్రల ఫలితమే నేటి రైతాంగ సంక్షోభం. కానీ అంతిమంగా ప్రజలే నిర్ణేతలన్న విషయాన్ని నేతలు గుర్తుంచుకోవాలి. "భూమి గుండ్రంగా ఉంది. తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరగడం వలన పగలు, రాత్ర ఏర్పడుతున్నాయి" అని చెప్పినందుకు శాస్త్రవేత్తలకు మరణదండన విధించిన చరిత్ర మన పాలకవర్గాలది. ఎందుకంటే భూమి తమ చుట్టూ తిరగాలనీ, తమ గుప్పిట్లో ఒదగాలని వారి కోరిక.. కానీ అది సాధ్యమా..?

# ఇదేనా సుపరిపాలన ?

నడిగూడెం, మేజర్‌న్యూస్ : ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్ళు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.


బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తరప్రదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో "రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

నేడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో ఏం జరుగుతున్నది..? బీజేపీకి ఘనవిజయాలను అందించిన ప్రజలే వారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారెందుకు..? రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా నేడు దేశంలో రైతులు అడుగుతున్నదేమిటి? చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటున్నారు. రుణమాఫీని తక్షణమే అమలు చేయమంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారు. బలవంతంగా భూములు గుంజుకుని నిర్వాసితుల్ని చేయొద్దని వేడుకుంటున్నారు. కానీ బీజేపీ చేస్తున్నదేమిటీ? వారి న్యాయమైన కోర్కెలను పెడచెవిన పెడుతున్నది. ఆందోళనకు దిగితే క్రూర అణచివేతకు పూనుకుంటున్నది. కాల్పులకు సైతం ఒడిగడుతున్నది. ఈ కాల్పుల్లో మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులను బలితీసుకున్నది. వందలాదిమంది రైతుల రక్తం కండ్లజూసింది. మహారాష్ట్రలో రైతులపై పెల్లెట్‌గన్స్ ప్రయోగించింది. పన్నెండుమంది రైతులను క్షతగాత్రులను చేసింది. ఇంత జరుగుతుంటే సమస్యను పరిష్కరించాల్సిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శాంతికోసం దీక్షకు కూర్చుంటారు..! మరో మంత్రి సినిమాహాల్లో టికెట్లు అమ్ముకుంటారు..! ఇంకో మంత్రి ఎన్నికల కమిషన్‌కు తప్పుడు లెక్కలు చూపినందుకు అనర్హతకు గురవుతారు. ప్రధాని మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా యోగముద్రలో లీనమవుతుంటారు. తమకు పెట్టని కోట అని చెప్పుకుంటున్న ఉత్తరప్రదేశ్‌లో కూడా వేలాదిగా రైతులు రోడ్లమీదకొచ్చి శవాసనాలేసి నిరసన తెలువుతున్నా ఆయన కండ్లు తెరువకపోవడం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయిస్తూ కూర్చున్న నీరో చక్రవర్తిని తలపిస్తున్నది. నోరు తెరిస్తే రైతులపై అపారమైన ప్రేమ కురిపించే ఏలికల నాలుకలు ఇప్పుడు మాట మారుస్తున్నాయి. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అడగటమే పాపమైంది. ఒక వ్యవసాయ విధానమంటూ లేని ప్రభుత్వాలు ఎంతసేపటికీ వ్యాపార వర్గాల ప్రయోజనాలనే తప్ప ఉత్పత్తిదారులైన రైతుల ప్రయోజనాలను చూడటం లేదు. నిజానికి వ్యవసాయరంగంలో వచ్చిన మార్పుల వలన పంటల దిగుబడి పెరిగింది. ఆ మేరకు పెట్టుబడులూ పెరిగాయి. దీంతో పెరిగిన దిగుబడులకు తగిన గిట్టుబాటు ధర రాక అయినకాడికి అమ్ముకోక తప్పని పరిస్థితి రైతులకొచ్చింది. ఫలితంగా పెట్టుబడికోసం చేసిన అప్పులు పేరుకుపోయి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. దీనిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా రైతును వ్యవసాయానికి దూరం చేసి కార్పొరేట్లను వ్యవసాయంలోకి ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తున్నది. ఫలితమే నేటి వ్యవసాయ సంక్షోభం...! ఎన్నికల ముందు రుణమాఫీ అన్నారు. కొత్తగా రుణసాయం అందిస్తామన్నారు. పంట సాగులో పెట్టుబడికి అదనంగా 50శాతం లాభంతో మద్దతు ధర కల్పిస్తామన్నారు. మూడేండ్ల కింద చెప్పిందే చేయండని అడుగుతున్నారు రైతులు. ఇచ్చిన మాట నిలబెట్టుకోనందుకు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి, అణచివేతలు, అపహాస్యాలను కానుకగా ఇస్తారా.

సూర్య



# డాక్టరేట్ పొందిన సామల అలివేలు




బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని పల్లెగూడెం గ్రామానికి చెందిన సామల అలివేలు (భర్త సురకంటి పద్మారెడ్డి)కి పీహెచ్‌డీ విభాగంలో డాక్టరేట్ దక్కింది. ఫార్మసుటికల్ సైన్సెస్ అంశంపై పరిశోధన చేసినందుకు జవహరలాల్ నెహ్రూ యూని వర్సిటీ హైదరాబాద్‌లో సామల అలివేలుకు శుక్రవారం డాక్టరేట్ ప్రకటించింది. ఈ మేరకు ఇస్రో చైర్మన్ సోమనాథ్ చేతుల మీదగా డాక్టరేట్ అందుకున్నారు. మారు మూల గ్రామానికి చెందిన అలివేలుకు డాక్టరేట్ రావడం పట్ల గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా అలివేలు మాట్లాడుతూ డాక్టరేట్ రావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ కట్ట నరసింహ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడవెల్లిలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

## క్రికెట్ టోర్నమెంట్ ఇన్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

## మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్ సమక్షంలో సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను ఏర్పాటు చేయగా దేవరకొండ మాజీ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తమ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ బ్యాటింగ్ చేసి బాల్ను బాదేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి అని అన్నారు. క్రీడలు శరీరక, మానసిక ధృఢత్వాన్ని పెంపొందిస్థాయి అని అన్నారు. యువత క్రీడల్లో రాణించాలి అయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్, రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, మారం రవీందర్ రెడ్డి, కుంభం శ్రీనివాస్ గౌడ్, మేకల శ్రీనివాస్ యాదవ్, మారుపాకుల సురేష్ గౌడ్, చింతపల్లి సుభాష్, రమావత్ తులసి రామ్ నాయక్, భీమ్‌సింగ్ నాయక్, రాములు నాయక్, దీప్ లాల్ నాయక్, రమావత్ దస్రు నాయక్, ఎలిమినేటి సాయి, కృష్ణ, లాలయ్య, రుప్ల నాయక్, అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు తదితులున్నారు.

## బేతెస్థ మినిస్ట్రీస్ సూర్యాపేట

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన జగదీష్ రెడ్డి

సూర్యాపేట(చివ్వెంల), మేజర్‌న్యూస్ ః ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం బేతెస్థ మినిస్ట్రీస్ సూర్యాపేట నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంస్థ వ్యవస్థాపకులు, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో మాజీ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో నెమ్మది భిక్షం పెన్ పహాడ్ మండలం ఎంపిపి, సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వర్లు, 17వ వార్డు కౌన్సిలర్ చింతల పాటి భరత్ మహారాజ్, కౌన్సిలర్ లవకుశ, పాస్టర్ వి. పిలిఫ్, పాస్టర్ హోసన్నా, మామిడి తిరుమలేష్, దున్న శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం తుంగతుర్తి శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విశ్రాంతి భవనములో శుక్రవారం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఓ శ్రీనాథ్, అధ్యక్షుడు సంతోష్, కార్యదర్శి పుల్లయ్య కోశాధికారి సంపత్ రావు, రాష్ట్ర నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, యాదగిరి, సూదగాని రాజయ్య కార్యవర్గ సభ్యులు సుధాకరరెడ్డి, లక్ష్మారెడ్డి, దాసు, లింగయ్య, లక్ష్మమ్మ, కృష్ణారెడ్డి, సుదర్శన్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని సందర్శించిన ఆర్డిఓ



హాలియా, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయహస్తం 6 గ్యారెంటీల కార్యక్రమాలను పరిశీలించిన ఆర్డీవో చెన్నయ్య. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను ప్రతి ఒక్క నిరు పేద కుటుంబానికి అందేలా కృషి చేయాలనీ ప్రతి ఒక్కరు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జయశ్రీ, ఆర్ఐ శంకర్. సర్పంచ్, ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుండ్రాంపల్లి పాఠశాలలో దివిస్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలో శుక్రవారం దివిస్ లేబరేటరీ లిమిటేడ్ సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు డాక్టర్ జయంత్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ పుష్ప నరసింహ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులకు ఉచిత మందులు అందజేశారు. మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు దివిస్ సహకారంతో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారు అని విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని వైద్య శిబిరము నిర్వహించారు విద్యార్థులు డాక్టర్ చెప్పే సూచనలు పాటించాలని సీజనల్ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆరోగ్యంతో పాటు చదువులలో కూడా రాణించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, వెంకటరెడ్డి ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు సిఎస్ఆర్ ఇన్చార్జ్ వల్లూరి వెంకట్ రాజు సాయి కృష్ణ పాల్గొన్నారు.




# అన్ని వర్గాల ప్రజలని మోసం చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుంది

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలని మోసం చేసిన ఘనత బిఆర్ఎస్‌కే దక్కుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో బీఆర్ఎస్ చేసిన వాగ్దానాలు మరిచి పోయి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం చూసి కేటీఆర్‌కి మతి భ్రమించిందన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజలకి బీఆర్ఎస్ చేసిందేమి లేదన్నారు. అన్ని వర్గాలని హామీల పేరుతో మోసం చేసారని ,దళిత ముఖ్యమంత్రి, దళితులకి మూడు ఎకరాల భూమి ఏమైందని ,నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే హామీలు అమలు చేస్తుందన్నారు. వందకి వంద శాతం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని కాంగ్రెస్ చెప్పిందే చేస్తుందని చేసేదే చెప్తుందన్నారు. తెలంగాణ ప్రజలు ప్రజాస్వామ్య పాలన కోరుకునే మాకు అవకాశం ఇచ్చి మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టారన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడిన మాటలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ సామ మధుసూదన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పట్టణ శాఖ అధ్యక్షుడు భారతలవ కుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నరసింహారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, నాయకులు గుడిగంటి రమేష్ గౌడ్, కాసుల అంజయ్య, ఉప సర్పంచ్, పడాల సతీష్ చారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కుడికాల సృజన,భారత వాసుదేవ్, సురపల్లి రమేష్, కర్నాటి బాలరాజు, బండారు ప్రకాష్ రెడ్డి, గునిగంటి వెంకటేశం, కుక్క కుమార్ , వంగూరి పాండు, కట్కూరి పాండు, వేముల పాండు,జినుకల కుమార్,సీత సుధాకర్ ,రావుల అనిల్, జయ సూర్య, మహేందర్,పట్టణ ,మండల నాయకులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## కల్లూరి మల్లేశం సిఐటియు జిల్లా కార్యదర్శి

రామన్నపేట, మేజర్‌న్యూస్ : అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె కాలపు వేతనం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం నూతన ప్రభుత్వాన్ని కొరారు. శుక్రవారం సిఐటియు మండల సమన్వయ కమిటి సమావేశం మండల కన్వీనర్ గొరిగే సొములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ గత ప్రభుత్వం కార్మికుల సంక్షేమం విస్మరించిందని అందుకే కార్మికులు తగిన గుణపాఠం చెప్పారని, ఆయన అన్నారు. అంగన్వాడీ ఉద్యోగులు న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేశారని అసందర్భంగా కాంగ్రెస్ నాయకులు కూడా సంఘిబావంగా సమ్మె శిబిరాలు సందర్శించి మాద్దత్తు ప్రకటించి అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కారం చేస్తామని హామీలు కూడా ఇచ్చారని గుర్తు చేశారు. కార్మికుల సంక్షేమం గురించి నూతన ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, కల్లూరి మల్లేశం కోరారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ సిఐటియు గోర్గె సోములు, గ్రామ పంచాయితీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బందేల బిక్షం, అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు లలిత,మంజుల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అద్యక్షులు వంగాల మారయ్య, గ్రామ పంచాయితీ యూనియన్ మండల కార్యదర్శి నకిరెకంటి రాము, హమాలీ సంఘం మండల అధ్యక్షులు దండిగ అంజయ్య హమాలీ నాయకులు కంబాలపల్లి రాములు, అంగన్వాడీ నాయకులు సువర్ణ,కంకల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

